జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
ఆదివారం 29 జూన్ 2025
పేజీలు : 10




# 255 సర్వే భూమిని పోలీస్ బెటాలియన్‌కు కేటాయించవద్దు

మా భూములు మాకు కావాలి

గత 70 ఏళ్లుగా మా తల్లిదండ్రులు నుంచి మా వరకు కష్టపడి భూమి సాగు చేస్తున్నాం

రైతులకు సమాచారం ఇవ్వకుండా భూపట్టాలు రద్దుచేసి బెటాలియన్ కు ఎలా కేటాయించారు..?

తాహసిల్దార్ ను ప్రశ్నించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి



రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి విజ్ఞప్తి చేసిన 255 సర్వే భూ బాధితులు

# పంచాయతీ పోరు

హైకోర్టు తీర్పుతో త్వరలోనే ఎన్నికలు

రాజకీయ పార్టీల్లో సందడి.. ఆశావహుల్లో ఉత్సాహం

ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1,781 పంచాయతీలు..

23.03 లక్షల ఓటర్లు

గతంలోనే ఎన్నికలకు సిద్ధమైన అధికార యంత్రాంగం

బీసీ రిజర్వేషన్లపై సర్వత్రా చర్చ


సూర్యాపేట

హైకోర్టు తీర్పుతో ఎట్టకేలకు పంచాయతీ ఎన్నికలపై స్పష్టత వచ్చింది. సెప్టెంబర్ 30లోగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేయాలని కోర్టు ఆదేశించడం ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు అధికార యంత్రాంగం సిద్ధంకావడంతో మరో మూడు నెలల్లో స్పెషల్ అధికారుల పాలన నుంచి స్థానిక పాలకుల పాలన రానుంది. ఎన్నికలు సమీపిస్తున్న - మిగతా8లో





# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తా



జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం

**హుజూర్ నగర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన రైతు తోట రాంబాబు తనకున్న 10 ఎకరాల పొలంలో తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద మ్యుటేషన్ చేయించి ప్రొసీడింగ్ పత్రాలను అందించే విషయంలో రైతు వద్ద నుండి 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా రైతు అంత ఇవ్వలేనని తెలపడంతో ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున 12 ఎకరాలకు 12 వేల రూపాయలకు ఒప్పించుకొన్నట్లు తెలిపారు. సంబంధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో విజేతరెడ్డికి రైతు డబ్బులు అందిస్తుండగా..



# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు



ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు

బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

బిజెపి మతతత్వ పార్టీ

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

కాంగ్రెస్ పార్టీలో ఒక్కరికి ఒకే పదవి

నల్గొండ నియోజకవర్గ టిపిసిసి అబ్జర్వర్ నసీర్ అహ్మద్

బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

# కళాకారులకు ఉద్యోగ భద్రత, ఇళ్లు కల్పించాలి

: చెక్క వెంకటేష్



కళాకారులతో చెక్క వెంకటేష్

ఆలేరు, జూన్ 28(ప్రజా జ్యోతి):తెలంగాణ ప్రజానాట్యమండలి యాదాద్రి భువనగిరి జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆలేరు పట్టణంలో శనివారం నరసమ్మ అధ్యక్షతన జరిగిన కళాకారుల సమావేశం నిర్వహించారు.దఈ సందర్భంగా ముఖ్య అతిథిగా పాల్గొన్న టీఎన్‌పీఎమ్ జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో పల్లె పట్నాల తేడా లేకుండా కళాకారులకు మద్దతు లభించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రత్యేకించి అర్హులైన నిరుపేద కళాకారులకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని, అన్ని వయసుల కళాకారులకు ఉద్యోగ భద్రత, పెన్షన్లు, గుర్తింపు కార్డులు, ఇంటి స్థలాలు లభించేలా చర్యలు చేపట్టాలని కోరారు. ఆలేరు సమీపంలోని యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల్లో స్థానిక కళాకారులకు ప్రాధాన్యత ఇచ్చి, వారికీ ప్రదర్శనల కోసం అవకాశం కల్పించాలన్నారు. కళాకారులు తమ సొంత గ్రామాల్లోనే గౌరవంతో జీవించేందుకు ప్రభుత్వం అండగా ఉండాలన్నారు. ఈ సమావేశంలో పలువురు మండల స్థాయి కళాకారులు, సంఘ నాయకులు పాల్గొన్నారు. వారు తమ సమస్యలను వెల్లడిస్తూ, ప్రభుత్వం తక్షణమే స్పందించాలని విజ్ఞప్తి చేశారు.

# గుజ్జ గ్రామ లింకు రోడ్లను నిర్మించండి

దశాబ్దాలుగా నాయకుల హామీలే తప్ప పనులు జరగలేదు

గ్రామం అభివృద్ధికి రోడ్లే ముఖ్యం

మునుగోడు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరిన గ్రామ యువకులు



సంస్థాన్ నారాయణపురం,
**జూన్ 28, (ప్రజాజ్యోతి) :** మా గుజ్జ గ్రామానికి ఉన్న నాలుగు ప్రధాన లింకు రోడ్లను నిర్మించి గ్రామాభివృద్ధికి సహకరించాలని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని గ్రామ యువకులు కోరారు. సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన యువకులంతా స్వచ్ఛందంగా వెళ్లి మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డిని మునుగోడు క్యాంపు కార్యాలయంలో శనివారం కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దశాబ్దాలుగా మా గ్రామానికి ఉన్న లింకు రోడ్లన్నింటిని పూర్తి చేస్తామని ప్రతి ఎన్నికల్లో రాజకీయ నాయకులు హామీలు ఇస్తూ ఓట్లను దండుకుంటున్నారని గుర్తు చేశారు. మా గ్రామం పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నదని తెలిపారు. పండించిన పంటలను ఇతర గ్రామాలకు పట్టణాలకు ముఖ్యమని వివరించారు. రోడ్లు లేకనే మా గ్రామం అభివృద్ధి చెందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే మా గ్రామానికి ఆనుకొని ఉన్న చలిమెడ, ఏపూర్, కోతులాపురం, లింగం వారిగూడెం గ్రామాలకు మొత్తం నాలుగు లింకు రోడ్లు, 13 కిలోమీటర్ల దూరం పూర్తి చేయాలని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి ని కోరారు. కొజ్జా గ్రామ యువకుల అభ్యర్థనకు స్పందించిన రాజగోపాల్ రెడ్డి తప్పనిసరిగా రోడ్లను మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎలిజాల శ్రీను, చిన్నం ప్రశాంత్ కుమార్, బొద్దుల సాంబశివరావు, చిన్నం రాజీవ్, ఏనుగుల బాబు, పోలోజు వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# దాతల సహకారంతోనే పాఠశాల అభివృద్ధి

మండల విద్యాధికారి పి.ఛ త్రు నాయక్



**గరిడేపల్లి,జూన్ 28(ప్రజా జ్యోతి):** దాతల సహకారంతోనే పాఠశాలల అభివృద్ధి సాధ్యమవుతుందని మండల విద్యాధికారి పి.ఛ త్రు నాయక్ అన్నారు. శనివారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు ఆశ్రీ ఫౌండేషన్ వారు స్టడీ చైర్స్ మరియు స్వెటర్ లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దాతల సహకారంతో పాఠశాల అభివృద్ధి చెందుతాయని విద్యార్థులు కూడా ఉన్నత స్థాయికి రావడానికి దోహద పడతాయన్నారు.ఆశ్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 88 వేల రూపాయలు విలువ చేసే 45 స్టడీ చైర్లు మరియు ప్రాథమిక పాఠశాలలో 50 మంది విద్యార్థులకు 18000 విలువచేసే సెంటర్స్ అందించినట్లు తెలిపారు. దాతలు అందజేసిన వాటిని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని దాతలను అభినందించారు. వివిధ పాఠశాలల విద్యార్థులకు ఉపయోగపడేటువంటి మెటీరియల్స్ అందిస్తున్నామని విద్యార్థులు మంచిగా చదువుకొని పాఠశాలకు తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు పేరు తీసుకురావాలని నిర్వాహకులు కందుల ప్రపూర్ణ రామకృష్ణారెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు కే. హైమావతి, జి.దీప్తి, కిషోర్, సౌజన్య దాత కందుల వీరనారాయణ రెడ్డి,కస్తూరి, ఉపాధ్యాయులు టి. రవీందర్ రెడ్డి,వై బుచ్చిరెడ్డి,విద్యార్థులు పాల్గొన్నారు.

# గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సుకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ



**చందూరు జూన్ 28 (ప్రజా జ్యోతి)** గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టాన్ ఆధ్వర్యంలో జులై 13న హైదరాబాద్ గాంధీభవన్ లోని ప్రకాశం హాల్లో నిర్వహిస్తున్న గాంధీ సుస్థిర విజ్ఞాన సదస్సు మహాత్మా చరక అవార్డు ప్రధానోత్సవ కార్యక్రమానికి విశిష్ట అతిధులుగా మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం, డీసీసీబీ చైర్మన్ కుంభం శ్రీనివాసరెడ్డి లను కలిసి వారికి ఆహ్వాన పత్రిక అందజేసిన గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చైర్మన్ డాక్టర్ గున్నా రాజేందర్ రెడ్డి, సెక్రటరీ యానాల ప్రభాకర్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ కోడి శ్రీనివాసులులతో కలిసి ఆహ్వానించడం జరిగింది. మీరు వెంట తెలంగాణ రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి, రైతు కమిషన్ మెంబర్ కె. వి.ఎన్. రెడ్డి, భూమి సునీల్ పాల్గొన్నారు. గాంధీజీ సూచించిన సుస్థిరాభివృద్ధి లక్ష్యాలను విద్యార్థి దశ నుండే రానున్న తరాలకు అందించాలని, వివిధ కార్యక్రమాల నిర్వహిస్తున్నట్లు , గాంధీ సంస్థలు గత కొన్ని సంవత్సరాలుగా విస్తృతస్థాయిలో గాంధీ తత్వంలో ప్రబోధించే కార్యక్రమాలను నిర్వహిస్తున్నామనీ, ఈ కార్యక్రమంలో సుస్థిర విద్య, వైద్యం ,వ్యవసాయం, గ్రామీణ పరిశ్రమలు, పర్యావరణం, సహజ ఇంధన వనరులు , మత్తు పదార్థాల నిషేధం పై ప్రదర్శనలు మరియు ప్రముఖులచే సందేశాలు ఉంటాయని యానాల ప్రభాకర్ రెడ్డి తెలిపారు.

## అర్హులైన వారికి కార్డులు పెన్షన్లు అందజేయాలి




సమావేశంలో మాట్లాడుతున్న చెక్క వెంకటేష్

**ఆలేరు, జూన్ 28(ప్రజా జ్యోతి):** అర్హులైన నిరుపేదలకు రేషన్ కార్డులు పెన్షన్లు అందజేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆలేరు పట్టణంలోని భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) కార్యాలయంలో పల్లె శీను అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని, కొత్తగా పెళ్లయిన దంపతులకు కూడా రేషన్ కార్డులు ఇచ్చేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే అర్హులైన ఒంటరి మహిళలకు పెన్షన్లు మంజూరు చేయాలని, పెండింగ్‌లో ఉన్న పెన్షన్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించాలని సూచించారు. కేంద్ర ప్రభుత్వం కార్మికులకు సమగ్రమైన చట్టాలను రూపొందించి అమలు చేయాలని కోరారు. ఆలేరు బీరప్ప గుడి సమీపంలో ఉన్న మిగిలిన పట్టాలు పేదలకు పంపిణీ చేయాలని సిపిఐ కార్మిక సంఘం తరఫున డిమాండ్ చేయడం సమావేశంలో కోరుటూరు శీను, వెంకటేష్, చంద్రయ్య, బీరయ్య, కుమారు, జహంగీర్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పేదరాలి పై ఔదార్యం చూపిన మాజీ జెడ్పిటిసి బుజ్జి మోతిలాల్

**రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేత**

**పాలక వీడు, 28(ప్రజా జ్యోతి):** ఎవరికి ఏ ఆపద వచ్చినా నేనున్నానంటూ ముందుకు వచ్చి నిస్వార్థంగా సహాయ సహకారాలు అందించే పాలక వీడు మాజీ జెడ్పిటిసి మాలోత్ బుజ్జి మోతిలాల్ శనివారం పక్షవాతంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఓ పేదరాలిపై ఔదార్యం చూపారు. మండలంలోని సజ్జాపురం గ్రామానికి చెందిన భీమన మంగమ్మ (35) చిన్న వయసులోనే పక్షవాతం వ్యాధికి గురైంది. సొంత భూమి ఇల్లు లేని మంగమ్మ కూలీ పని కి కూడా వెళ్లలేక ఉపాధి కోల్పోయింది. జీవనం



దుర్భరం కావడంతో విషయం తెలుసుకున్న జడ్పిటిసి బుజ్జి మోతిలాల్ మంగమ్మ ను కలిసి ఓదార్చి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి తో మాట్లాడి సొంత ఇల్లు మంజూరీ చేయిస్తానని హామీ ఇచ్చారు.తక్షణ సహాయం క్రింద రూ 10 వేల ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు కంపసాటి గంగయ్య, మాజీ సర్పంచ్ ఒంటెద్దు వల్లభరెడ్డి, సజ్జాపురం, శూన్య పాడు మాజీ ఎంపీటీసీలు ఒంటెద్దు వల్లభరెడ్డి, నీమా నాయక్, నాయకులు యరెడ్ల సైదిరెడ్డి, గుర్రం సైదులు యరెడ్ల శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ సిబ్బంది భద్రతా సూత్రాలు తప్పనిసరిగా పాటించాలి

-విద్యుత్ ఏ ఈ శరత్ కుమార్

-నిడమనూరు లో విద్యుత్ భద్రతా వారోత్సవాలు

నిడమనూరు,జూన్ 28(ప్రజాజ్యోతి): విద్యుత్ సిబ్బంది భద్రతా సూత్రాలు తప్పనిసరిగా పాటించాలని విద్యుత్ ఏ ఈ శరత్ కుమార్ అన్నారు.విద్యుత్ వారోత్సవాలు భాగంగా శనివారం మండలకేంద్రంలోని విద్యుత్ కార్యాలయంలో విద్యుత్ ఏ ఈ శరత్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు . ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జూన్ 26నుంచి జూలై 2 వరకు నిర్వహించనున్నట్లు విద్యుత్ ఏ ఈ శరత్ కుమార్ తెలిపారు. అదేవిధంగా విద్యుత్ సిబ్బందికి భద్రతా సూత్రాలపై అవగాహన కల్పించారు.విద్యుత్ సిబ్బంది మన పనిలో మనం జాగ్రత్త వహించాలి ..మన కుటుంబానికి సంరక్షణ చూసుకోవాలి .అదేవిధంగా భద్రతా సూత్రాలను పాటిద్దాం. .ప్రమాదాలను నివారిద్దాం.విద్యుత్ పరికరాలను ఎర్తింగ్ చేయండి.ప్రమాదాలను నివారించండి. ముందుగానే లైన్ క్లియర్ తీసుకో .ఆ తర్వాత పని చేసుకో. భద్రతా పరికరాలను వాడండి .. ప్రమాదాలను నివారించండి. తెగిపడిన




విద్యుత్ తీగలను తాకుట ప్రమాదకరం.విద్యుత్ తీగల క్రింద గృహ నిర్మాణాలు-ప్రమాదాలను నిలయాలు. విద్యుత్ తీగల క్రింద చెట్లు పెంచుట ప్రమాదకరమని పాటించాలని సూచించారు.ఆయన వెంట సబ్ ఇంజనీర్ వెంకట్ రెడ్డి ,లైన్ ఇన్స్పెక్టర్ బ్రహ్మాచారి,లైన్ మెన్ లు బిక్షం, నాగయ్య, రహీమ్, వసూరామ్, నయీమ్, సైదులు, శ్రవణ్, మురళి, పరమేష్ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

# ఏసీబీ అధికారులకు చిక్కిన అవినీతి తిమింగలం

-12 వేల రూపాయల లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు చిక్కిన ధరణి కంప్యూటర్ ఆపరేటర్ విజేత రెడ్డి.

-విజేత రెడ్డి నుండి నగదు స్వాధీనం చేసుకుని హైదరాబాద్ నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక న్యాయస్థానము ముందు హాజరు పరచనున్న అధికారులు



**హుజూర్ నగర్ జూన్ 28 (ప్రజా జ్యోతి)** మండల పరిధిలోని కరక్కాయలగూడెం గ్రామానికి చెందిన రైతు తోట రాంబాబు తనకున్న 10 ఎకరాల పొలంలో తండ్రి నుండి వారసత్వంగా వచ్చిన భూమిని తన పేరు మీద మ్యుటేషన్ చేయించి ప్రొసీడింగ్ పత్రాలను అందించే విషయంలో రైతు వద్ద నుండి 20వేల రూపాయలు లంచం డిమాండ్ చేయగా రైతు అంత ఇవ్వలేనని తెలపడంతో ఎకరానికి వెయ్యి రూపాయల చొప్పున 12 ఎకరాలకు 12 వేల రూపాయలకు ఒప్పించుకొన్నట్లు తెలిపారు. సంబంధిత రైతు ఏసీబీ అధికారులను ఆశ్రయించగా తక్షణమే రంగంలోకి దిగిన ఏసీబీ అధికారులు తహసిల్దార్ కార్యాలయంలో విజేతరెడ్డికి రైతు డబ్బులు అందిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. లంచం తీసుకున్న విజేత రెడ్డి కి రసాయన పరీక్ష నిర్వహించిన నల్లగొండ రేంజ్ ఏసీబీ అధికారులకు లంచం తీసుకున్నట్టుగా రసాయన పరీక్షలు రుజువు కావడంతో నిందితుడు విజేతారెడ్డిని హైదరాబాద్ నాంపల్లి లోని ఏసీబీ కోర్టు ముందు హాజరు పరిచేందుకు అదుపులోకి తీసుకున్నట్టు తెలిపారు. ఇంకా ఈ కేసుకు సంబంధించి ఎవరైనా అధికారుల పాత్ర ఉందా అనేది విచారణలో తేలుతుందని అనంతరం వారి పైన కూడా కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు...ప్రభుత్వ కార్యాలయాల్లో సామాన్య ప్రజల నుండి ఏ అధికారి అయిన లంచం ఆశించినట్లయితే వెంటనే ఏసీబీ టోల్ ఫ్రీ నెంబర్ 1064 కు డయల్ చేసి వివరాలు తెలిపినట్లైతే వెంటనే అవినీతి అధికారులను పట్టుకొని వారికి తగిన శిక్ష విధించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సోదాల్లో నల్లగొండ ఏసీబీ రేంజ్ అధికారులు జగదీష్ చందర్ మరియు ఇద్దరు సిబ్బందితో ఈ సోదాలు నిర్వహించినట్లు తెలిపారు.

## అర్హులందరికీ రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలి

:- కొమ్ము గణేష్




**చందూరు జూన్ 28(ప్రజా జ్యోతి)** రాజీవ్ వికాస పథకం అర్హులైన వారందరికీ సిబిల్ స్కోర్ తో సంబంధం లేకుండా ఈ పథకాన్ని అందించాలని సామాజిక ఉద్యమకారుడు కొమ్ము గణేష్ డిమాండ్ చేశారు అర్హులైన వారందరికీ స్వయం ఉపాధి కొరకు 50 వేల రూపాయల నుండి 5 లక్షల వరకు రుణాలు ఇస్తామని చెప్పారు రాజీవ్ యువ వికాసానికి 6000 కోట్లు కేటాయించారని తెలిపారు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకానికి 16 లక్షల 25 వేల మంది దరఖాస్తులు చేసుకున్నారని అన్నారు జూన్ 2న తెలంగాణ రాష్ట్ర అవతరణ దినోత్సవం రోజున లబ్ధిదారులకు నిధులు విడుదల చేస్తామని ప్రచారం జరిగిన వాయిదా వేశారని అన్నారు ,రాజకీయ ప్రమేయం లేకుండా అర్హులైన వారందరినీ ఎంపిక చేసి రాజీవ్ యువ వికాస పథకం ద్వారా నిధులు విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు

## జల్సా లకు అలవాటు పడి గంజాయికి బానిసై

**2.784 కిలోల గంజాయి పట్టివేత**

**నలుగురిపై కేసు నమోదు పరారీలో మరొకరు**

**వివరాలు వెల్లడించిన డిఎస్పి శ్రీధర్ రెడ్డి**

**కోదాడ టౌన్,జూన్ 28 (ప్రజా జ్యోతి):** ఐదుగురు స్నేహితులు జల్సాలకు అలవాటు పడి గంజాయికి బానిసై డబ్బులు సంపాదించాలనే



ఉద్దేశంతో గంజాయి అమ్ముతున్నారనే సమాచారం మేరకు కోదాడ రూరల్ పోలీసులు పట్టుకున్నారు. రూరల్ సీఐ కార్యాలయంలో డిఎస్పి వివరాలు వెల్లడించారు. మూడవత్ అశోక్, కొత్తపల్లి నాగరాజు, నంబూరి రత్నాకర్ రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి, ఐదుగురు వ్యక్తులు అక్రమంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామానికి వెళ్లి అక్కడి గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని తీసుకొచ్చారని, ఆ గంజాయి దొండపాడు గ్రామంలోని బొడ్డు బసవయ్య కాలనీలో ఉన్న మధిర లక్ష్మీరెడ్డి నివాసంలో దాచి పెట్టారని తెలిపారు. కేతవరపు సాయి తన దగ్గర ఉన్న రెండు కేజీల గంజాయితో తన బైక్ పై పారిపోయాడని, మిగిలిన నలుగురిని పట్టుకున్నామని తెలిపారు. వారి వద్ద నుండి ఒక స్కూటీ నాలుగు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. నేరస్తులను కోర్టులో హాజరు పరచడం జరిగిందని అన్నారు.కోదాడ రూరల్ సిఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుల్ భాస్కర్, అమృతయ్య, కవి రాజు, శ్రీకాంత్ లను డిఎస్పీ అభినందించారు.

# ఇంకుడు గుంతలతో భూగర్భ జలాల పెంపు

**గరిదేపల్లి,జూన్28,(ప్రజా జ్యోతి):**ప్రజలు ఇళ్లల్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవడం ద్వారా ఎన్నో ప్రయోజనాలు కలుగుతాయని ఎంపీడీవో సరోజ అన్నారు. శనివారం గరిదేపల్లిలోని ఎస్ఎస్ జి 2025 లో భాగంగా ఇంకుడు గుంతలు కమ్యూనిటీ సోప్ పిట్స్ బోర్వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్ల పనులను ఆమె ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇండ్లలో వృధాగా వెళ్లే నీటిని,వర్షపు నీటిని ఇంకుడు గుంతల్లో చేరే విధంగా ఏర్పాటు చేసుకుంటే ఇంకుడు గుంతల నిర్మాణం ద్వారా భూగర్భ జలాలు పెరిగి బావులలో బోర్లలో నీరు సమృద్ధిగా ఉంటుందని ఆమె తెలిపారు.ప్రతి ఒక్కరు ఇంకుడు గుంతను ఏర్పాటు చేసుకునేందుకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆమె కోరారు.ఈ కార్యక్రమంలో ఎంపిఓ ఇబ్రహీం, ఏపిఓ సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు త్రిపురం అంజన్ రెడ్డి, ఈసీ సుజాత, టెక్నికల్ అసిస్టెంట్ శిరీష, శ్రీను,



పంచాయతీ కార్యదర్శులు నాగేశ్వరరావు, సైదా, ఫీల్డ్ అసిస్టెంట్ మేకపోతుల సరిత, బిల్ కలెక్టర్లు వెంకన్న, నర్సిరెడ్డి, వెంకటరెడ్డి, బండ నర్సిరెడ్డి, గట్టి కొప్పుల కృష్ణారెడ్డి, కృష్ణారావు, చిరంజీవి గ్రామపంచాయతీ సిబ్బంది, ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పథకాలు





ఎన్నికలలో ఇచ్చిన హామీలన్నీ అమలు

బిఆర్ఎస్ మళ్లీ అధికారంలోకి రావడం కల్ల

బిజెపి మతతత్వ పార్టీ

కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఎమ్మెల్సీ శంకర్ నాయక్

కాంగ్రెస్ పార్టీలో ఒక్కరికి ఒకే పదవి

నల్గొండ నియోజకవర్గ టిపిసిసి అబ్జర్వర్ నసీర్ అహ్మద్

బ్లాక్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకానికి దరఖాస్తుల స్వీకరణ

**నల్లగొండ జూన్ 28 (ప్రజా జ్యోతి)** రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పలు అభివృద్ధి సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని డిసిసి అధ్యక్షుడు,ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ అన్నారు.శనివారం నల్గొండలోని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారి క్యాంపు కార్యాలయంలో జరిగిన నల్గొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నిటిని అమలు చేస్తూ ముందుకు పోతుందని అన్నారు. సన్న బియ్యం పథకం, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు తదితర ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేస్తుందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని ధ్వజమెత్తారు. ఒక్కరి కూడా డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వలేదని విమర్శించారు. కాలేశ్వరం ప్రాజెక్టు పేరుతో లక్షల కోట్ల రూపాయలను దండుకుందని ఆరోపించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం మళ్లీ అధికారంలోకి రావడం కల్లా అని ఎద్దేవ చేశారు. ఆ పార్టీ నేతల మాటలు ఎవరు నమ్మడం లేదని, ప్రజల విశ్వాసం కోల్పోయారని అన్నారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి నాయకత్వంలో అమలు జరుగుతున్న సంక్షేమ పథకాలను చూసి జీర్ణించుకోలేక ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని విమర్శించారు. బిజెపి మతతత్వం పేరుతో రాజకీయం చేస్తుందని ధ్వజమెత్తారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పార్టీ శ్రేణులంతా కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీలో కష్టపడి పనిచేసిన వారికి తగిన గుర్తింపు లభిస్తుందని స్పష్టం చేశారు. అందుకు తనే ఉదాహరణ అంటూచెప్పారు. టిపిసిసి నల్గొండ నియోజకవర్గ అబ్జర్వర్ నసీర్ అహ్మద్ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి పదవులు లభిస్తాయని తెలిపారు. బ్లాక్ కాంగ్రెస్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుల నియామకం కోసం దరఖాస్తులను స్వీకరించి సామాజిక న్యాయం పాటించి ఎంపిక చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఒక్కొక్క మండలం నుంచి మూడు దరఖాస్తులను స్వీకరించి స్థానిక నాయకుల సమన్వయంతో ఎంపిక చేస్తామని తెలిపారు. నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి మాట్లాడుతూ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాయకత్వంలో నల్గొండ నియోజకవర్గంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం కృషి చేయాలి అన్నారు. బూత్ స్థాయి నుంచి కాంగ్రెస్ పార్టీని పటిష్ఠం చేసినప్పుడే పార్టీ బలోపేతం అవుతుందని స్పష్టం చేశారు.కాగా, సమావేశంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బుకొని రమేష్ గౌడ్ మాట్లాడుతూ.. నల్గొండ నియోజకవర్గ నుంచి ఇప్పటివరకు ఎవరికీ రాష్ట్రస్థాయి పదవులు రాలేదని తెలిపారు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డికి డిసిసి అధ్యక్షుడు లేదా రాష్ట్రస్థాయి కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతూ తీర్మానం చేయగా సమావేశానికి వచ్చిన పార్టీ శ్రేణులంతా మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి,నల్గొండ మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, కనగల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గడ్డం అనుప రెడ్డి, మాజీ జెడ్పిటిసి నర్సింగ్ శ్రీనివాస్ గౌడ్, డిసిసిబి డైరెక్టర్ పాశం సంపత్ రెడ్డి, ప్రాంతీయ రవాణా శాఖ డైరెక్టర్ కూసుకుంట్ల రాజిరెడ్డి,కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు బషీర్ అహ్మద్, కత్తుల కోటి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షుడు మామిడి కార్తీక్, నల్లగొండ పట్టణ అధ్యక్షుడు గాలి నాగరాజు, సంకు ధనలక్ష్మి పలువురు మాజీ కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా ఉప్పుల నాగమల్లు



**తుంగతుర్తి, జూన్ 28,(ప్రజా జ్యోతి):** తుంగతుర్తి మండల కేంద్రానికి చెందిన ఉప్పుల నాగమల్లు తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంఘం మండల అధ్యక్షుడిగా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి శనివారం తెలిపారు. ఈ సందర్భంగా నాగమల్లు మాట్లాడుతూ.... తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, ఉద్యమకారుల సంక్షేమం కోసం తన వంతు కృషి చేస్తానని, తన ఎన్నికకు సహకరించిన తెలంగాణ మలిదశ ఉద్యమకారుల సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు సామ అంజిరెడ్డి, ఉద్యమకారులకు కృతజ్ఞతలు తెలిపారు.

## సన్ షైన్ పాఠశాలలో స్వచ్ఛదనం

– పచ్చదనం అవగాహన కార్యక్రమం



**చందూరు జూన్ 28 (ప్రజా జ్యోతి):**సన్ షైన్ పాఠశాలలో 100 రోజుల యాక్షన్ ప్లాన్ లో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు స్వచ్ఛదనం – పచ్చదనం పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల కరెస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతు ప్రతి ఒక్కరు తమ ఇంటితో పాటు పరిసరాలను కూడ పరిశుభ్రంగా ఉంచుకొంటు పచ్చదనంలో భాగం ఒక్కొక్క మొక్కను నాటాలని అన్నారు. అందులో భాగంగా విద్యార్థిని విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుప్ప, ప్రిన్సిపాల్ రవికాంత్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ అరవింద్ రెడ్డి, వార్డ్ ఆఫీసర్ – జి.యాదయ్య, బిల్ కలెక్టర్ విజయ, మంజుల, రమేష్ పాల్గొన్నారు.

## మృతుల కుటుంబానికి ఆర్థిక సహాయం



మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేస్తున్న బయ్యా జ్ఞానేందర్

**ఆలేరు, జూన్ 28(ప్రజా జ్యోతి):**ఆలేరు మండలం సాయిగూడెం గ్రామంలో శనివారం మృతుల కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ నాయకులు మానవతా దృక్పథంతో ఆర్థిక సహాయం అందజేశారు. ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య గారి ఆదేశాల మేరకు, కాంగ్రెస్ నేత బయ్యా జ్ఞానేందర్ సహకారంతో మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసినట్లు కాంగ్రెస్ పార్టీ నాయకుడు బయ్యా జ్ఞానేందర్ విలేకరులకు తెలిపారు. కొద్దిరోజుల క్రితం సభ్యులను ఆయన పరామర్శించి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, 50 కేజీల బియ్యం, రూ.5000 నగదు సహాయం అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు చింతకాయల శ్రీను, బొడ్డు మల్లేష్, గడిపే యాదేలి, ముద్దేపాక నరేష్, మరికొంతమంది కుటుంబ సభ్యులు మరియు కాంగ్రెస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# 255 సర్వే భూమిని పోలీస్ బెటాలియన్ కు కేటాయించవద్దు


మా భూములు మాకు కావాలి

గత 70 ఏళ్లుగా మా తల్లిదండ్రులు నుంచి మా వరకు కష్టపడి భూమి సాగు చేస్తున్నాం

రైతులకు సమాచారం ఇవ్వకుండా భూపట్టాలు రద్దుచేసి బెటాలియన్ కు ఎలా కేటాయించారు..?

తాహసిల్దార్ ను ప్రశ్నించిన రైతు కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి


రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డికి విజ్ఞప్తి చేసిన 255 సర్వే భూ బాధితులు



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28, (ప్రజాజ్యోతి) :** గత 70 ఏళ్లుగా మా తాతలు తండ్రులు నుంచి మా వరకు సాగు చేసుకుంటున్నా 255 సర్వే నెంబర్ భూమిని రాష్ట్ర ప్రభుత్వం పోలీస్ బెటాలియన్ కు కేటాయించి మాకు అన్యాయం చేస్తున్నదని రాష్ట్ర రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డికి 255 సర్వే భూ బాధితులు తెలిపారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో వ్యవసాయ రైతు కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి బృందం పర్యటించింది. అనంతరం తహసీల్దార్ కార్యాలయం లో అధికారులతో సమావేశం అయ్యారు. ఈ సమయంలో సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన 255 సర్వే నెంబర్ భూ బాధితులు పలువురు కోదండ రెడ్డికి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత 70 సంవత్సరాలుగా 120 గిరిజన బడుగు బలహీన వర్గాలకు చెందిన కుటుంబాలు రాళ్ల రప్పలతో కూడిన ప్రభుత్వ భూమిని వ్యవసాయ యోగ్యంగా మార్చుకొని వర్షాధార పంటలు పండిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అప్పట్లో పట్టాలు ఇచ్చిందని తెలిపారు. గత ప్రభుత్వం ధరణి చట్టాన్ని తెచ్చిన సమయంలో నూతన పట్టాదారు పాస్ పుస్తకాలు కొందరికి వచ్చాయని మరికొందరి కోసం సర్వేలు జరిగాయన్నారు. మిగతా వారికి పట్టాలు ఇచ్చే సమయంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాకు ఎటువంటి సమాచారం ఇవ్వకుండా మా భూములను పోలీస్ బెటాలియన్ కు కేటాయించిందని ఆరోపించారు. ప్రస్తుత జిల్లా కలెక్టర్, ఆర్డీవో లను అడిగిన దానిని గత కలెక్టరే పోలీస్ బెటాలియన్ కు కేటాయిస్తూ సిఫారసు చేశాడని మాకు సంబంధం లేదని వివరిస్తున్నట్లు ఆరోపించారు. అవసరమైతే కోర్టుకు వెళ్ళండి అని సలహా ఇస్తున్నారని కోదండ రెడ్డికి వివరించారు. పోలీస్ బెటాలియన్ ను ఇక్కడ ఏర్పాటు చేయొద్దని, దానిని రద్దు చేసి మా భూములను మాకు తిరిగి ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు. రైతులకు తెలియకుండా పోలీస్ బెటాలియన్ కు ఇచ్చారు రైతుల విజ్ఞప్తికి స్పందించిన రైతు వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి అక్కడే ఉన్న తహసీల్దారు ను రైతులకు తెలియకుండా పట్టాలు ఎలా రద్దు చేసి పోలీస్ బెటాలియన్ కు ఇచ్చారని ప్రశ్నించాడు. దీనికి స్పందించిన తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ సాగు చేయడానికి పనికిరాని భూమిగా గత తహసిల్దార్ రాశాడని తెలిపారు. స్పందించిన భూ బాధితులు ఆరు నెలలకు, సంవత్సరానికి ఒక తాసిల్దార్ వచ్చి భూములను చూడకుండానే వారి ఇష్టం వచ్చినట్లుగా ప్రభుత్వానికి నివేదికలు ఇస్తున్నారని మరోసారి కోదండ రెడ్డికి వివరించారు. అక్కడున్న రైతులకు న్యాయం చేయకుండా భూమిని తీసుకోవడానికి వీలు లేదని కోదండ రెడ్డి తాసిల్దార్ కు సూచించారు. వెంటనే భూమిని పరిశీలించి రైతులకు న్యాయం చేయాలని కోదండ రెడ్డి ఆదేశించారు. కోదండ రెడ్డి వెంట రైతు కమిషన్ సభ్యుడు భూమి సునీల్, కెవియన్ రెడ్డి, వ్యవసాయ అధికారిని వర్షిని తదితరులు పాల్గొన్నారు. 255 సర్వే నెంబర్ బాధితులు చిలువేరు అంజయ్య, చిలువేరు నరసింహ, నరసింహ నాయక్, అంజయ్య మరో 20 మంది బాధిత రైతులు పాల్గొన్నారు.

# అక్రమ వడ్డీ వ్యాపారస్తుల పట్ల జిల్లా ప్రజలు జాగ్రత్తా

జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్



**నల్గొండ జూన్ 28 (ప్రజా జ్యోతి)** జిల్లాలో రైతులను, అమాయక ప్రజలను టార్గెట్ చేసుకొని కొందరు మోసగాళ్లు షేర్ మార్కెట్లు, రియల్ ఎస్టేట్‌లో పెట్టుబడులు అంటూ అధిక వడ్డీ ఇస్తామని ఆశ చూపి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, అధిక వడ్డీ ఆశకు పోతే అసలుకే ఎసరు అవుతుందని జిల్లా ఎస్పీ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో ఎవరైనా అమాయక ప్రజలను, రైతులను అధిక వడ్డీ ఇస్తామని మభ్యపెట్టి వారి వద్ద నుండి డబ్బులు వసూలు చేసి మోసాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. జిల్లాలో కొంత మంది ప్రజలు ఇండ్ల భూములు, వ్యవసాయ భూములు, మరియు బ్యాంకులో బంగారం తాకట్టు పెట్టి డబ్బులు తీసుకొచ్చి మరి అక్రమ వ్యాపారాలకు అధిక వడ్డీ ఆశకు డబ్బులు ఇస్తున్నారని వారు మొదటగా కొంత మొత్తంలో ఇస్తూ ఆశ చూపించి పెద్ద మొత్తంలో డబ్బులు ఇవ్వగానే మోసాలకు గురి చేస్తారని అలాంటి వాటి పట్ల జాగ్రత్తగా ఉండాలని అన్నారు. సొంత చుట్టాలు,చుట్టూ పక్కన వాళ్ళను ఎంచుకొని మన మధ్యలో ఉంటూ ఎక్కడికి వెళ్ళడు మనవాడిలా నమ్మిస్తూ వ్యాపారాలు చేస్తున్నారు.అలాంటి వారి స్తోమతను గమనించి పెట్టుబడి పెట్టాలని సూచించారు.ఎవరైనా ఫైనాన్స్ వ్యాపారాలు ఇలాంటి కార్యకలాపాలకు పాల్పడితే కఠినమైన చర్యలు తీసుకుంటూ కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అలాగే ప్రజల అవసరాలను ఆసరాగా చేసుకుంటూ అధిక వడ్డీలను వసూలు చేస్తూ అక్రమాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రభుత్వ లైసెన్స్ లేకుండా వడ్డీ వ్యాపారం నిర్వహించడం చట్టరీత్యా నేరం అని తెలియజేస్తూ, వడ్డీకి డబ్బులు ఇచ్చి దానికి బదులుగా భూమిని తమ పేర్లపై సేల్ డీడ్లను చేసుకోవడం చట్టరీత్యా నేరం అని పేర్కొన్నారు. ఇలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో సైబర్ నేరాల పట్ల అనేక అవగాహన సదస్సులు కల్పించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఎవరైనా అధిక వడ్డీలు వసూలు చేసిన, అధిక వడ్డీలు ఇస్తామని మభ్యపెట్టి డబ్బులు వసూలు చేసిన అలాంటి వారి సంబంధిత పోలీసు స్టేషన్‌కు సమాచారం అందించాలనీ కోరారు.

## ఎమ్మెల్యే కుంభం ఆదేశాలతో పిలయపల్లి కాలువ గేట్లు ఎత్తివేత



**భూదాన్ పోచంపల్లి, జూన్ 28 (ప్రజాజ్యోతి)** ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఆదేశాలతో మండలంలోని రైతుల సాగునీరుకై పిలయపల్లి కాలువ గేట్లు ఎత్తివేయడం జరిగిందని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లాయపల్లి కాలువ పనులు శరవేగంగా జరిగాయని రైతులకు సాగునీటి కష్టాలు ఉండొద్దని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒక్కరోజు ముందే నీటిని విడుదల చేశారని హర్షం వ్యక్తం చేస్తూ మండల రైతుల పక్షాన ఎమ్మెల్యే కుంభంకు కృతజ్ఞతలు తెలిపారు. రైతులు నేటినుంచి సాగునీటిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములను ప్రభుత్వ నిర్వహించాలి .

-సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి




**మునగాల జూన్ 28 (ప్రజా జ్యోతి):-** నాగార్జునసాగర్ ఎడమకాలపై ఉన్న లిఫ్ట్ ఇరిగేషన్ల స్కీములను ప్రభుత్వం స్వాధీనం తీసుకొని ప్రభుత్వం నిర్వహించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి డిమాండ్ చేశారు. శనివారం మునగాల మండలం మాధవరం గ్రామంలో మండల స్థాయి పార్టీ సభ్యుల రాజకీయ శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ సీజను ప్రారంభమైనప్పటికీ రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు ఇన్పుట్ సబ్సిడీ అందించడంలో పూర్తిగా పూర్తిగా విఫలమైందని ఆయన విమర్శించారు . ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు కావాల్సిన ఎరువులు, విత్తనాలు సకాలంలో అందజేయాలని డిమాండ్ చేశారు. భూ సమస్యలు పరిష్కరిస్తామని చెప్పి రెవిన్యూ సదస్సులు జరిపి వచ్చిన దరఖాస్తులపై నేటికీ చర్యలు చేపట్టలేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఇచ్చిన హామీలు నేటికీ అమలుకు నోచుకోవట్లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ శిక్షణా తరగతులకు బుర్రి శ్రీరాములు ప్రిన్సిపాల్గా వ్యవహరించగా ఈ యొక్క కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా కార్యవర్గ సభ్యులు ములకలపల్లి రాములు, పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎస్కే సైదా, జూలకంటి విజయలక్ష్మి, బచ్చలకూరి స్వరాజ్యం, మండల కమిటీ సభ్యులు చందా చంద్రయ్య , స్టాలిన్ రెడ్డి , వీరబోయిన వెంకన్న , జూలకంటి కొండారెడ్డి , బట్టు నాగయ్య , వెంకటాద్రి, సిపిఎం సీనియర్ నాయకులు మేదరమట్ల వెంకటేశ్వర్లరావు, గోగిరెడ్డి వెంకటరెడ్డి, ఆరే రామకృష్ణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు

# పెద్దసూరారంలో పొలాలకు వెళ్లే రోడ్డుకు మోక్షం

రూ.10 లక్షలు మంజూరు చేయించిన మంత్రి కోమటిరెడ్డి

పూర్తయిన రోడ్డు హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు



**నల్గొండ జూన్ 28 (ప్రజా జ్యోతి)** నల్లగొండ మండలం పెద్ద సూరారం గ్రామంలో రైతులు వ్యవసాయ పంట పొలాలకు వెళ్లే రోడ్డుకు ఎట్టకేలకు మోక్షం లభించింది. గ్రామంలోని తుమ్మలచెరువు నుంచి గుమ్మల బండ- పజ్జూరు లింకు రోడ్డు వరకు వెళ్లేందుకు రైతులు తీవ్ర ఇబ్బందులకు గురయ్యే వారు. రోడ్డుకు ఇరువైపులా ఉన్న చెట్లు గుంతలతో ఈ ప్రాంతం గుండా పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు అనేక అవస్థలు పడ్డారు. గత ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు ఈ విషయాన్ని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. రైతులకు ఇచ్చిన హామీ మేరకు మంత్రి కోమటిరెడ్డి ఎస్ డి ఎఫ్ నిధులనుంచి రూ. 10 లక్షలు మంజూరు చేయించారు.నిధులు మంజూరైన వెంటనే అధికారులు 3 కిలోమీటర్ల పాటు తుమ్మలచెరువు నుంచి పజ్జూరు లింక్ రోడ్డు వరకు మట్టి రోడ్డు వేయించారు. దీంతో ద్విచక్ర వాహనాలతో పాటు ట్రాక్టర్లు, ఆటోలు, ఎడ్ల బండ్లు, అరకలు వెళ్లడానికి అవకాశం ఏర్పడింది. గ్రామం నుంచి పంట పొలాలకు వెళ్లే రోడ్డు వేయడం పట్ల ఈ ప్రాంత రైతులు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, నల్గొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుమ్ముల మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి వంగూరి లక్ష్మయ్యలకు కృతజ్ఞతలు తెలిపారు.ఎన్నో ఏళ్లుగా ఇక్కడ రోడ్డు వేయాలని గత ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకోలేదని పలువురు రైతులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా శనివారం మాజీ ఎంపిటిసి పెండెం రత్నమాల పాండు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు పిల్లి యాదగిరి యాదవ్ లు, పలువురు రైతులు పూర్తయిన రోడ్డును పరిశీలించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. రైతుల సమస్యను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి దృష్టికి తీసుకెళ్లిన వెంటనే అధికారులతో మాట్లాడి నిధులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు.ఇటీవలనే ఈ రోడ్డు పనులకు శంకుస్థాపన చేయగా 10 రోజులలోనే అధికారులు రోడ్డు పనులు పూర్తి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు తంతనపల్లి రామలింగం, గుండె వెంకన్న కోట్ల జలంధర్ రెడ్డి, ఎర్రమద అబ్బగోని వెంకన్న, సిహెచ్ రవి, నిమ్మ కోటి రాజు, పిల్లి మల్లేశం, ముసుకు బిక్షం ,ముస్కు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి





అడిషనల్ కలెక్టర్ భాస్కర్ రావు

**చౌటుప్పల్ జూన్ 28 ( ప్రజా జ్యోతి )** ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ భాస్కరరావు అన్నారు. చౌటుప్పల్ మండలం మసీదు గూడెంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను, ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి మాట్లాడారు. విద్యార్థులకు మెనూ ప్రకారం రుచికరమైన భోజనాన్ని అందించాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులు త్వరితగతిన పూర్తి చేసేలా అధికారులు పర్యవేక్షించాలన్నారు.ప్రజలు సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రతి వార్డులో చెత్తా చెదారంతో పాటు మురుగునీరు నిలువ ఉండకుండా చూడాలన్నారు. రహదారులు డ్రైనేజీలను ఎప్పటికప్పుడు శుభ్రం చేస్తూ బ్లీచింగ్ వేయాలన్నారు. మురుగునీరు నిల్వ ఉన్న చోట్ల దోమల నివారణకు ఆయిల్ బాల్స్ వేయాలని, వ్యాధుల నివారణకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమం లో ఎంపిడిఓ బొజ్జ సందీఫ్ కుమార్, ఎంపీఓ అంజిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి కావ్య తదితరులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి




**హాలియా,జూన్28(ప్రజా జ్యోతి)** కార్మికుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు.శనివారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో విశ్వబ్రాహ్మణులకు జీవిత భీమా కార్డులను అందజేశారు.కార్మికులకు మాజీ సీఎల్పీ నేత కుందూరు జానారెడ్డి సొంత ఖర్చులతో కార్మిక సంక్షేమ బోర్డు ద్వారా ఇన్సూరెన్స్ ప్రీమియం చెల్లించి జీవిత బీమా కార్డులను విశ్వబ్రాహ్మణ కార్మికులకు అందించారు.కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకటరెడ్డి,హాలియా ఎన్ ఐ సాయి ప్రశాంత్,పట్టణ కార్పెంటర్ యూనియన్ అధ్యక్షులు కాసోజు యల్లయ్యచారి, గౌరవ్యక్షులు సాగరాచారి, కోశాధికారి బ్రహ్మచారి, లక్ష్మణాచారి, గోవిందచారి, యుగేంద్రచారి, కాతోజు పరిపూర్ణచారి, చౌదోజు రాజయ్యచారి, పోనగంటి లక్ష్మణాచారి, నాగార్జున, కృష్ణచారి, బొడ్డుపల్లి వెంకటాచారి, కృష్ణచారి, రవీంద్రచారి, లక్ష్మీపతి తదితరులు పాల్గొన్నారు.

## మీడియా పై దాడి అమానుషం.



**మునగాల జూన్ 28 (ప్రజాజ్యోతి):-** పత్రికా ఆఫీసు ల పైన, మీడియా సంస్థల కార్యాలయాల పైన దాడి చేసి మీడియా గొంతు నొక్కి వారిని భయభ్రాంతులకు గురిచేయాలని భారత రాష్ట్ర సమితి నేతల ప్రయత్నం అమానుషం దారుణం. వాళ్ళు తాము ఇంకా అధికారం లో ఉన్నాము అనే భ్రమలో ఉన్నారా. మీరు చేసిన అవినీతి అక్రమాల వల్ల మీ అధికారం పోయి చాలాకాలం అయింది. తస్మాత్ జాగ్రత్త. మీ ఆటలు ఇక సాగవు. మీ పార్టీ తెలంగాణ ప్రజలకు చేసిన మోసం అందరికీ అర్థం అయింది. మిమ్మల్ని భూస్థాపితం చేసే వరకు తెలంగాణ ప్రజలు నిద్రపోరు. మహా న్యూస్ కార్యాలయం పై దాడి ప్రజాస్వామ్యం పై దాడి అని ప్రజాస్వామ్యాన్ని కాపాడవలసిన బాధ్యత ప్రభుత్వం మీద ఉంది కాబట్టి ప్రభుత్వం ఈ దాడి కి బాధ్యులైన వారిపై వెంటనే కఠిన చర్యలు తీసుకోవాలని మాజీ మునగాల మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నాదెళ్ళ గోపాలరావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ దాడిని ప్రజాస్వామ్య వాదులు అందరూ ఖండించాలని ఆయన కోరారు. ఈ దాడి వెనుక ఉన్న వారిని కూడా కఠినంగా శిక్షించి ప్రజాస్వామ్యాన్ని రక్షించాలని ఆయన కోరారు.

## మోడల్ ఇందిరమ్మ ఇంటి పరిశీలన.




**మునగాల జూన్ 28 (ప్రజాజ్యోతి):-** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో భాగంగా నిరుపేదలకు ఇంటి కల నెరవేర్చడానికి 5 లక్షల రూపాయలతో నిర్మించబోయే ఇంటి యొక్క నమూనా ఇంటిని మునగాల మండల కేంద్రంలోని స్థానిక తాసిల్దార్ కార్యాలయంలో నిర్మించారు. దానిని హౌసింగ్ ఏఈ సత్యనారాయణ శనివారం పరిశీలించారు. ఆయనతోపాటు మునగాల తాసిల్దార్ రామకృష్ణారెడ్డి కూడా పరిశీలన జరిపారు.


## రేముడాల గణేష్ కు నివాళులర్పించిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**చిట్యాల జూన్ 28(ప్రజా జ్యోతి)బీ** చిట్యాల పట్టణంలోని 12వ వార్డు మాజీ కౌన్సిలర్ రెముడాల లింగస్వామి కుమారుడు రేముడాల గణేష్ ఇటీవల మృతి చెందగా లింగస్వామి నివాసానికి వెళ్లి గణేష్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించి లింగస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించిన మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఆయన వెంట మాజీ మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి, కోనేటి కృష్ణ, సాగర్ల గోవర్ధన్ ఎస్కె ఇబ్రహీం, చంద్రకాంత్, ముబీన్ తదితరులు పాల్గొన్నారు.

# మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా పాలపాటి సుమలత.

**మునగాల జూన్ 28 (ప్రజాజ్యోతి):-** హైదరాబాదులో జరిగిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో ముఖ్యఅతిథిగా మాలమహానాడు జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య పాల్గొని, సమావేశం ను ఉద్దేశించి మాట్లాడుతూ భారత భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశాల కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని, మాలలకు ఎక్కడ అన్యాయం జరిగినా ముందుండి కొట్లాడాలని, మాల మహానాడు నాయకులకు పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గం మునగాల మండలం కొక్కిరేణి గ్రామానికి చెందిన పాలపాటి సుమలత ను మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా నియమించి నియామక పత్రం అంద చేశారు. నియామక పత్రం తీసుకున్న పాలపాటి సుమలత మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు మాల మహానాడు రాష్ట్ర మహిళా కార్యదర్శిగా బాధ్యతలు ఇచ్చిన జాతీయ అధ్యక్షులు జి. చెన్నయ్య కు ,రాష్ట్ర అధ్యక్షులు బూరుగు వెంకటేశ్వర్లు కు, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరళ కు మరియు నా యొక్క నియమకానికి సహకరించిన మాల మహానాడు నల్గొండ జిల్లా



అధ్యక్షులు లకుమాల మధుబాబు కు మరియు సూర్యపేట జిల్లా మహిళ అధ్యక్షురాలు సప్పిడి సావిత్రి కు కృతజ్ఞతలు తెలియజేస్తూ, రాష్ట్రంలో మహిళలకు ఎక్కడ అన్యాయం జరిగిన జాతీయ అధ్యక్షుడు జి. చెన్నయ్య నాయకత్వంలో పోరాటానికి ముందు ఉండి నడుస్తానని అందరిని కలుపుకొని మాల అభివృద్ధికై పని చేస్తానని ఆమె అన్నారు.

# గంజాయి స్వాధీనం..... నలుగురు అరెస్ట్

మరొకరు పరారీ

2.784 కేజీల గంజాయి స్వాధీనం

వివరాలు వెల్లడించిన డిఎస్పీ శ్రీధర్ రెడ్డి

**చింతలపాలెం జూన్ 28 (ప్రజాజ్యోతి) :** ఐదుగురు స్నేహితులు గంజాయి కు అలవాటు పడ్డారు. కొంతకాలంగా గంజాయి తాగుతూ..... సులువుగా డబ్బులు సంపాదించాలనే ఆశతో గంజాయి అమ్మాలని ప్లాన్ చేశారు, కానీ సీన్ కట్ చేస్తే కటకటాల వెనక్కి వెళ్లారు. కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం చింతలపాలెం మండలం దొండపాడు, గాంధీనగర్ తండా గ్రామాలకు చెందిన ముడవత్ అశోక్, కొత్తపల్లి నాగార్జున, నంటూరి రత్నాకర్ రెడ్డి, వేముల నాగరాజు, కేతవరపు సాయి వీరైదుగురు స్నేహితులు, గత మూడు సంవత్సరాలుగా గంజాయి కు బానిసై, గంజాయి అమ్మి డబ్బు సంపాదించాలని బైక్ మీద ఆంధ్రా వెళ్లి, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అల్లూరి సీతారామరాజు జిల్లా సీలేరు గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తుల నుండి ఐదు కేజీల గంజాయిని కొనుగోలు చేశారు. ఆ గంజాయిని తీసుకొచ్చి దొండపాడు గ్రామంలో ఖాళీ స్థలంలో దాచిపెట్టారు. దాచి పెట్టిన గంజాయిని పంచుకునే క్రమంలో ఉండగా నలుగురు నిందితులను పోలీసులు పట్టుకోగా, కేతవరపు సాయి తన బైక్ పై రెండు కేజీల గంజాయి తో పరారయ్యాడు. అశోక్ వద్ద ఉన్న 1.240 కేజీల గంజాయి, ఒక సెల్



ఫోన్. కొత్తపల్లి నాగార్జున వద్ద 530 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్, స్కూటీ, నంటూరి రత్నాకర్ రెడ్డి వద్ద 500 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్. వేముల నాగరాజు వద్ద 514 గ్రాముల గంజాయి, ఒక సెల్ ఫోన్. మొత్తం 2.784 కేజీల గంజాయి, నాలుగు సెల్ ఫోన్లు, ఒక స్కూటీ స్వాధీనం చేసుకున్నారు. నిందితులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. నిందితుల పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన కోదాడ రూరల్ సీఐ రజిత రెడ్డి, చింతలపాలెం ఎస్సై సందీప్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ లింగరాజు, కానిస్టేబుళ్లు భాస్కర్, అమృతయ, కవిరాజు, శ్రీకాంత్‌ల ను డీఎస్పీ అభినందించారు.

# విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి బీరువా టేబుల్ బహుకరణ

**మఠంపల్లి జూన్ 28 ప్రజా జ్యోతి** మఠంపల్లి మండలం మట్టపల్లి క్షేత్రంలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రంలో సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ సమావేశానికి యాతవాకిళ్ళ గ్రామానికి చెందిన కీర్తిశేషులు ఇనుగుర్తి కమలమ్మ జ్ఞాపకార్థం వారి భర్త ఇనుగుర్తి గురవయ్య ఆఫీసుకి అవసరమైనటువంటి బీరువా ఆఫీస్ టేబుల్ కుర్చీలు విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రానికి బహూకరించడం జరిగింది. అనంతరం జరిగిన కార్యక్రమంలో అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మట్టపల్లి లక్ష్మీ నరసింహస్వామి సన్నిధిలో ఉన్నటువంటి విశ్వబ్రాహ్మణ నిత్య అన్నదాన సత్రాన్ని గత 35సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్నామని దాతల సహకారంతో ముందుకు పోతున్నామని లక్ష్మీ నరసింహ స్వామి దర్శనానికి వచ్చే భక్తులకు వసతి కార్యక్రమాలు అన్న ప్రసాదం అందిస్తున్నామని ఎంతమంది భక్తులు వచ్చిన ఎలాంటి లోటు లేకుండా అన్ని ఏర్పాట్లు చేస్తామని తెలియజేశారు. ఇలాంటి దాతలు ఇంకా ముందుకు రావాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నిత్యానదాన సత్రం అధ్యక్షులు బొడ్డుపల్లి సుందరయ్య,ప్రధాన కార్యదర్శి తునికి పార్టీ



జగన్నాథ చారి,కోశాధికారి కొండ త్రయంబకాచారి,ఉపాధ్యక్షులు చేపూరి నరసింహ చారి,ములుగు విష్ణుమూర్తి, పర్వతం వెంకటేశ్వర్లు చారి,సహాయ కార్యదర్శులు నెమలికొండ శ్రీనివాసాచారి ఆర్గనైజింగ్ సెక్రటరీ కటకం రమేష్ చారి వర్గ సభ్యులు ఆత్మకూరి నాసరయ్య చారి బాణాల చేపూరి వీర బ్రహ్మాచారి కాతోజు ముత్యాచారి గుండు పరిపూర్ణాచారి మల్లెల నరసరాచారి డికొండ లక్ష్మణాచారి ఇనుగుర్తి గురవయ్య చేపూరి వంశీకృష్ణ పరిపూర్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విత్తనాలు ఎరువులు రైతులకు సకాలంలో అందాలి

భూసార పరీక్షలు చేసి ఇవ్వాలి

రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ ఎం కోదండ రెడ్డి



**సంస్థాన్ నారాయణపురం, జూన్ 28, (ప్రజాజ్యోతి) :** రైతులకు సకాలంలో నాణ్యమైన ఎరువులు, విత్తనాలు అందే విధంగా వ్యవసాయ అధికారులు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండలం పుట్టపాక గ్రామంలో శనివారం వ్యవసాయ కమిషన్ చైర్మన్ కోదండ రెడ్డి బృందం పర్యటించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల భూములకు భూసార పరీక్షలు నిర్వహించాలని సరియైన పంటలను వేసే విధంగా వారికి సూచనలు చేయాలని అధికారులకు తెలిపారు. రైతులు కొనుగోలు చేసే విత్తనాలు ఎరువుల రసీదులలో దాచి పెట్టుకోవాలన్నారు. పంటలు పండకుండా నష్టపోయిన ప్రభుత్వం నుంచి పరిహారం పొందే అవకాశాలు ఉంటాయని తెలిపారు. రైతులు ఎప్పటికప్పుడు పంటల మార్పిడి పై అవగాహనలో పెంచుకోవాలని అధిక దిగుబడును సాధించే పంటలను పండించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారిని వర్షిత, ఏఈఓ లు, రైతులు, నాయకులు, గజం సత్యనారాయణ, నోముల మాధవరెడ్డి,, గంజి వెంకటేశ్వర్లు జిల్లా మార్కండేయ, పెంబల కృష్ణ, చిలువేరు జంగయ్య, సుక్క గాలయ్య, పోలగోని సత్తయ్య, జోకు యాదయ్య, కుక్కల వీరయ్య, నక్క సుందరయ్య, పిట్ట సుధాకర్, సుక్క స్వామి, సుఖ మహేష్ ,జోకు లింగస్వామి, గణేష్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# వివాహేతర సంబంధం... వివస్త్రను చేసి దాడి

**వరంగల్ :** వివాహేతర సంబంధాలు ఇద్దరి జీవితాలను కాదు, కొన్ని కుటుంబాలను నాశనం చేస్తున్నాయి. కొన్ని సందర్భాలలో ప్రాణాలు సైతం తీస్తున్న ఘటనలు గత కొన్ని రోజులుగా పెరిగిపోతున్నాయి. ఈ క్రమంలో హనుమకొండ జిల్లాలో సభ్యసమాజం తలదించుకునే ఘటన జరిగింది. వివాహేతర సంబంధం పెట్టుకున్న కారణంగా ఓ మహిళను వివస్త్రను చేసి దాడి చేయడంతో పాటు ప్రైవేట్ భాగాల్లో జీడిపోసి హింసించారు.వివాహేతర సంబంధం పెట్టుకుందన్న కారణంతో వివాహిత పై దాడి చేసి వివస్త్రను చేసిన ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం తాటికాయల గ్రామంలో ఐదు రోజుల క్రితం ఓ అమానవీయ ఘటన చోటుచేసుకుంది. తన భర్తతో వివాహేతర సంబంధం పెట్టుకున్న ఓ వివాహితను ఆమె బంధువులు చెట్టుకు కట్టేసి కొట్టారు. అంతటితో ఆగకుండా ఆమె వివస్త్రను చేసి దాడి చేశారు. అయినా శాంతించని మహిళ బంధువులు జననాంగాల్లో జీడిపోసి చిత్రహింసలకు గురిచేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు రంగంలోకి దిగారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. దాడి చేసిన వివరాలు సేకరిస్తున్నారు. తాటికాయల గ్రామానికి చెందిన ఓ యువతికి పదేళ్ల క్రితం ములుగు మండలం జోలోనిపల్లి గ్రామానికి చెందిన వ్యక్తితో వివాహం జరిగింది. అతడికి సమీప బంధువైన ఓ వివాహితతో వివాహేతర సంబంధం పెట్టుకొని, కొన్నిరోజుల కిందట ఆ మహిళతో కలిసి వెళ్లిపోయారు. తన భర్త వేరే మహిళతో వెళ్లిన విషయాన్ని స్వగ్రామమైన తాటికాయలకు వచ్చి మహిళ తన తల్లిదండ్రులకు చెప్పింది. దీంతో ఆ మహిళ తల్లిదండ్రులు, బంధువుల చుట్టుపక్కల గాలించారు. పారిపోయిన ఇద్దరిని వెతికి ఐదు రోజుల క్రితం తాటికాయల గ్రామానికి తీసుకొచ్చి వారిపై దాడి చేశారు. ఇలాంటి పనులు చేస్తే మా పరువు ఏమవుతుందని, కూతురి జీవితం నాశనం అవుతుందంటూ ఇద్దరిని కొట్టారు.

# పాడి దుక్కిలో వరి విత్తనాలు విత్తే పద్ధతిపై రైతులకు అవగాహన

**పెన్ పహాడ్ మండలం జూన్ 28 (ప్రజా జ్యోతి):** మండల పరిధిలోని లింగాల గ్రామంలో వెంకన్న క్షేత్రంలో ఐ.సి.ఎ.ఆర్ భారతీయ వరి పరిశోధన సంస్థ, రాజేంద్ర నగర్, హైదరాబాద్ ఆధ్వర్యం లో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా సీ.ఎస్.ఆర్ ఫండ్ సహకారంతో నేరుగా విత్తే పద్ధతి వరి సాగు చేసే రైతులకు పొడి దుక్కిలో వరి విత్తనాలు ఎద పెట్టే విధానాన్ని రైతులకు అవగాహన కల్పించినట్లు కే . వి.కే – గడ్డిపల్లి శాస్త్రవేత్తలు డి నరేష్ ఏ కిరణ్ తెలిపారు. శాస్త్రవేత్తలు మాట్లాడుతూ వరిసాగులో ఇప్పుడు బురద పొలాలు, నారుమడులు, నాట్లు లేవు.. నేరుగా విత్తనాలు ఎదపెట్టే పద్ధతి వచ్చేసింది. ఈ విధానం వైపు రైతులు మొగ్గు చూపుతున్నారు. గత మూడు సంవత్సరాలుగా వెదజల్లే పద్ధతి, డ్రమ్ సీడ్ పద్ధతి వంటివి అమలు అవుతున్నాయి. సరికొత్తగా ఈ ఆధునిక పద్ధతినిఅవలంబించడంతో చాలామంది రైతులకు ఖర్చు తగ్గడంతోపాటు మంచి దిగుబడి వచ్చింది. వర్షాభావ పరిస్థితుల్లో మిషన్ ద్వారా నేరుగా విత్తనాలు నాటే విధానంతో రైతులకు ఎకరాకు ఆరు వేల రూపాయల నుండి ఎనిమిది వేల రూపాయల వరకు ఆదా అవుతున్నది. కూలీల సమస్యలు తీరిపోతున్నాయి.పొడి దుక్కిలో పెసర, కంది, వేరుశనగ ఎలా ఎద పెడతారో అలానే వరి విత్తనాలు



కూడా ఎద పెడుతున్నారు. సీడ్ కం ఫెర్టిలైజర్ మిషన్‌తో సాగు చేస్తూ రైతులు మంచి దిగబడి సాధించవచ్చు అని తెలిపారు.అదేవిధంగా చీడ పీడల సమస్య, నీటి యజమాన్య పద్ధతులు, కలుపు యాజమాన్య పద్ధతులను రైతులకు వివరించారు.వరి నేరుగా విత్తే విధానం ద్వారా ద్వారా దిగుబడి పెరుగుతుంది అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులు మామిడి వెంకన్న, జ్యోతి, సర్వయ్య హుస్సేన్, రవి, అరవింద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు చేయకపోతే స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం

42 శాతం బీసీ రిజర్వేషన్లు అమలు హైదరాబాద్ లక్డీకపూల్‌లోని హోటల్ అశోక్‌లోబిసి కమిషన్ మాజీ చైర్మెన్ డా. వకుళాభరణం అధ్యక్షత శనివారం బీసీ అఖిలపక్ష రౌండ్‌టేబుల్ సమావేశం జరిగింది వ సమావేశానికి మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్, సామాజిక శాస్త్రవేత్త నరగోని, వివిధ రాజకీయ పార్టీ లు, 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేసిన తర్వాత మాత్రమే గ్రామ?నగర స్థానిక సంస్థల ఎన్నికలు జరగాలన్న డిమాండ్‌ను 90 బీసీ కుల సంఘాల ప్రతినిధులు తీర్మానాల రూపంలో సమర్థించారు.ఈ సమావేశానికి రాజ్యసభ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు శ్రీ. కృష్ణయ్య నేతృత్వం వహించగా, తెలంగాణ బీసీ కమిషన్ మాజీ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు అధ్యక్షత వహించారు. వ సందర్భంగా ఆర్. కృష్ణయ్య మాట్లాడుతూ "బీసీలకు రాజ్యాంగబద్ధంగా హామీ ఇచ్చిన 42 శాతం రిజర్వేషన్లను అమలు చేయకుండా స్థానిక సంస్థల ఎన్నికలు జరగనివ్వం. రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించిన బిల్లులు ప్రస్తుతం రాష్ట్రపతి వద్ద పెండింగ్‌లో ఉన్నప్పటికీ ? ఇప్పటివరకు రాష్ట్రపతిని కలిసేందుకు ఒక్క అఖిలపక్ష ప్రతినిధి బృందాన్ని కూడ పంపలేదు. ఇది ప్రభుత్వ వైఖరిపై బీసీ వర్గాల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది," అన్నారు."ఈ దశలో గవర్నర్ కార్యాలయం తక్షణంగా స్పందించాలి. రాష్ట్రపతికి బిల్లుల సమాచారాన్ని వివరించడంతో పాటు ప్రజల అభిప్రాయాన్ని చేరవేయాలి. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్ కూడా హైకోర్టు మార్గదర్శకాలను అనుసరించి ? తగిన డేటా, కమిషన్ నివేదికల తర్వాతే ఎన్నికల ప్రక్రియ ప్రారంభం కావాలని డిమాండ్ చేస్తాం. ప్రభుత్వం మోసం చేస్తే ? మండల కార్యాలయాల వద్ద నిరసనలు చేస్తాం, ఎన్నికల ప్రచారం నిలిపేస్తాం. అవసరమైతే ఎమ్మెల్యేలు ఊర్లలో తిరగలేని పరిస్థితులు తలెత్తుతాయి," అని హెచ్చరించారు.అనంతరం మాజీ మంత్రి డా. వి. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ "బీసీ జనాభా రాష్ట్రంలో 50 శాతం మించినా, ప్రాతినిధ్యం లేకుండా కొనసాగుతున్న తీరును ఎదుర్కోవాల్సిన సమయం వచ్చింది. రాజ్యాంగంలోని 243–ఆ(6), 243–ు(6) ప్రకారం బీసీలకు రిజర్వేషన్లు అమలవ్వాలి. ఇది అధికారమిత్రుల కృప కాదని, న్యాయమైన హక్కని గుర్తించాలి," అన్నారు. సామాజిక శాస్త్రవేత్త నరగోని మాట్లాడుతూ "బీసీలను స్థానిక ఎన్నికల వ్యవస్థ నుంచి దూరంగా ఉంచడం మాత్రమే కాకుండా ? కోట్లాది ఓటర్ల అభిమతాన్ని తక్కువ చేయడమే. రాష్ట్రంలో మంత్రులుగా, ఎమ్మెల్యేలుగా ఉన్న బీసీ వర్గాలకు చెందిన నేతలు కూడా మౌనంగా ఉండటం బాధాకరం. ఈప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ వైఖరి కారణంగా బీసీలు తీవ్ర ఆగ్రహంలో ఉన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా దీనిని గమనించి తక్షణంగా చర్యలు తీసుకోవాలి, లేదంటే ఇది సామాజిక స్థిరత్వాన్ని దెబ్బతీసే పరిస్థితులకు దారితీయొచ్చు," అని పేర్కొన్నారు. సభాధ్యక్షుడు డా. వకుళాభరణం కృష్ణమోహన్ రావు మాట్లాడుతూ హైకోర్టు తీర్పు ప్రకారం కమిషన్ నివేదికలు, గణాంక ఆధారాలు లేకుండా బీసీ రిజర్వేషన్ల అమలు సాధ్యపడదు. అయినా ప్రభుత్వం ఇప్పటివరకు స్పష్టత చూపలేదు. బిల్లులను రాష్ట్రపతికి పంపినట్టు చెప్పి ఎన్నికల ప్రక్రియను ఆలస్యం చేస్తోంది. ఇది పూర్తిగా బీసీల హక్కులపై ఆటపడే చర్య," అన్నారు."ఈ పరిస్థితుల్లో బీసీ సంఘాల ప్రతినిధులతో కూడిన బృందం గవర్నర్‌ను మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించనుంది. అలాగే రాష్ట్ర ఎన్నికల కమిషన్‌కు లిఖితపూర్వకంగా వినతిని అందించి, రిజర్వేషన్ల అమలుపై తక్షణ నిర్ణయం కోరనున్నాం. రాష్ట్రపతిని కలిసేందుకు అఖిలపక్ష బృందాన్ని ఏర్పాటు చేయాలన్న తీర్మానం కూడా ఈ సమావేశంలో ఆమోదించబడింది," అని స్పష్టం చేశారు.

## పెద్దపల్లి జిల్లాలో లంచం తీసుకుంటు ఏసీబీకి చిక్కిన ఇద్దరు మున్సిపల్ ఉద్యోగులు

**పెద్దపల్లి :** జిల్లా సుల్తానాబాద్ మున్సిపాలిటీలో 5000 లంచం తీసుకుంటూ ఆర్ఐ తోపాటు బిల్ కలెక్టర్ ఏసిబికి చిక్కారు. సుల్తానాబాద్ లో నూతనంగా నిర్మించిన ఇంటికి నెంబర్ ఇచ్చేందుకు 5000 లంచం తీసుకుంటూ రెవెన్యూ ఇన్స్పెక్టర్ వినోద్ కుమార్, బిల్ కలెక్టర్ విజయ్ ఏసిబికి పట్టుపడ్డారు. ఏడాదికాలంగా ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఇబ్బందులు గురి చేయడంతో బాధితుడు ఆర్నకొండ ప్రసాద్ ఏసిబిని ఆశ్రయించాడు. దీంతో 5000 రూపాయలు ఔట్సోర్సింగ్ ఉద్యోగి బిల్ కలెక్టర్ విజయ్ ద్వారా ఆర్ఐ వినోద్ స్వీకరిస్తుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్నారు. ఇద్దరిని అరెస్టు చేసి 5000 నగదు సీజ్ చేశారు. ఇంటి నెంబర్ ఇచ్చేందుకు ఏడాది కాలంగా ఇబ్బందులకు గురి చేశారని బాధితుడు ప్రసాద్ తెలిపారు. ఇద్దరిని అరెస్ట్ చేసిన ఏసీబీ అధికారులు రేపు కోర్టులో హాజరు పరుస్తామని ఏసిపి డిఎస్పీ విజయ్ కుమార్ తెలిపారు.

## తప్పుడు కథనాలపై న్యాయ పోరాటం

**హైదరాబాద్ :** ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో తనతో పాటు పార్టీ నేతలపై అడ్డగోలుగా దుష్ప్రచారం చేస్తున్నారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు. అబద్దాలు అసత్యాలు దురుద్దేశపూర్వక ప్రచారాలు చేస్తే చట్టపరంగా చర్యలు తప్పవని హెచ్చరించారు. తెలంగాణలో ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం తీవ్ర సంచలనం సృష్టించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఈ ట్యాపింగ్ కేసు విచారణ శరవేగంగా సాగుతోంది. ఈ క్రమంలోనే బీఆర్ఎస్ అగ్రనేతల అరెస్టులు కూడా జరగొచ్చని ఊహాగానాలు సైతం వ్యక్తం అవుతున్నాయి.

## పంచాయతీ పోరుకు సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

నేపథ్యంలో ఆయా రాజకీయ పార్టీల్లో సందడి నెలకొనగా, ఆశావహుల్లో ఉత్సాహం కనిపిస్తోంది. గతంలో పోటీ చేసి గెలిచిన వారు, ఓటమి పాలైన వారు చాలావరకు లక్షలు ఖర్చు చేసి సాధించేదేమీ ఉండదని ఎన్నికల బరిలో నిలబడేందుకు జంకుతున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లా పరిధిలో 1781 గ్రామ పంచాయతీలు ఉండగా 23.03 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. సాధారణ ఎన్నికల సమయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్న కాంగ్రెస్ హామీని అమలు చేస్తుందా లేదా అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నెల రోజుల్లోనే అన్ని రంగాల్లో విఫలం కావడంతో స్థానిక ఎన్నికల నిర్వహణకు వెనుకంజ వేసింది. స్వల్ప వ్యవధిలోనే తీవ్రస్థాయిలో ప్రజా వ్యతిరేకతను మూట కట్టుకున్న రేవంత్ ప్రభుత్వం ఇప్పటికీ ఎన్నికల నిర్వహణకు సాహసం చేయడం లేదనే చెప్పవచ్చు. అయితే మాజీ సర్పంచ్‌లు కోర్టుకు వెళ్లడం%తాజాగా మూడు నెలల్లో స్థానిక ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించడంతో గత్యంతరం లేక ఎన్నికలు నిర్వహించాల్సిన పరిస్థితి ప్రభుత్వానికి వచ్చింది. 2024 ఫిబ్రవరి 1న సర్పంచ్‌ల కాలపరిమితి ముగిసింది. జూలైలో ఎంపీటీసీ, జడ్పీటీసీల గడువు ముగియగా, ఈ ఏడాది జనవరిలో మున్సిపాలిటీల పదవీకాలం పూర్తయింది. అయినప్పటికీ ఎన్నికలు నిర్వహించకుండా ప్రత్యేక అధికారుల పాలనను కొనసాగిస్తున్నారు. బీఆర్ఎస్ హయాంలో నెలనెలా ప్రతి పంచాయతీకి లక్షలాది నిధులు ఇవ్వగా కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తీవ్ర నిధుల కొరత మరో పక్క పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్ర నుంచి రావాల్సిన అన్ని రకాల నిధులు నిలిచిపోయాయి. దీంతో గ్రామ పంచాయతీల్లో పాలన పడకేసింది. హైకోర్టు తీర్పుతోనైనా ప్రభుత్వం ఎన్నికలు నిర్వహిస్తే పల్లెలకు ఎంతో కొంత నిధులు వస్తాయని ప్రజలు ఆశగా ఎదురు చూస్తున్నారు.

### వంద రోజుల్లో పూర్తి కావాలి

సెప్టెంబర్ 30 నాటికి ఎన్నికల ప్రక్రియ పూర్తి కావాలని కోర్టు తీర్పు ఇచ్చిన నేపథ్యంలో నేటి నుంచి దాదాపు 100 రోజుల్లో ఎన్నికలు పూర్తి కావాల్సి ఉంది. జనవరిలో ఎన్నికలు జరుగుతాయనే ఉద్దేశంతో అప్పటికే పోలింగ్ స్టేషన్ల గుర్తింపుతోపాటు అన్ని పూర్తి చేశారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 1781 పంచాయతీలు, 23.03 లక్షల మంది ఓటర్లు ఉన్నారు. నల్లగొండ జిల్లాలో 868 గ్రామ పంచాయతీలు, 7,482 వార్డులు, పోలింగ్ కేంద్రాలు ఉన్నాయి. 22.50 లక్షల బ్యాలెట్ పేపర్లు, 5,876 బ్యాలెట్ బాక్సులు సిద్ధం చేశారు. సూర్యాపేట జిల్లాలో 486 గ్రామ పంచాయతీలు, 4,388 వార్డులు, 4403 పోలింగ్ సెంటర్లను గుర్తించారు. జిల్లాలో 14 లక్షల బాలెట్ పేపర్లు సిద్ధం చేశారు. యాదాద్రిభువనగిరి జిల్లాలో 427 పంచాయతీలు, 3,704 వార్డులు ఉండగా 13 లక్షల బ్యాలెట్ పేపర్లు, 1800 బాలెట్ బాక్సులు, 3,719 పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేసి ఉంచారు. ఇక ఓటర్ల విషయానికి వస్తే సూర్యాపేట జిల్లాలో 6,92,511 మంది ఓటర్లు ఉండగా నల్లగొండలో 10,78,274 మంది, యాదాద్రి భువనగిరి జిల్లాలో 5,32,498 మంది ఓటర్లు ఉన్నారు.

### బీసీ రిజర్వేషన్లపై ఉత్కంఠ

అసెంబ్లీ ఎన్నికల సమయంలో స్థానిక సంస్థల్లో బీసీలకు 23 నుంచి 42 శాతానికి రిజర్వేషన్లు పెంచుతామని ఇచ్చిన హామీపై ఉత్కంఠత నెలకొంది. ఇప్పటికే ఆరు గ్యారెంటీలు, 420 హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల అమలు చేస్తుందా అనేది ప్రశ్నార్థకంగా మారింది. అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపి చేతులు దులుపుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం రిజర్వేషన్ల అంశాన్ని ఏంచేస్తుదోనంటూ అంతా ఉత్కంఠతతో ఎదురుచూస్తున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42శాతం రిజర్వేషన్లు కల్పిస్తే 748 పంచాయతీలు వారి చేతుల్లోకి వెళ్తాయి.